క్లుప్తంగా

వన్ టైం సెటిల్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : ఆస్తి పన్ను బకాయిదారులు వన్ టైం సెటిల్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 90శాతం రాయితీ కల్పించిందని తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు అవకాశం ఉందని, మున్సిపాలిటీ కార్యాలయంలో గానీ, సంబంధిత బిల్ కలెక్టర్లకు గాని చెల్లించవచ్చన్నారు. ప్రభుత్వం మంచి అవకాశాన్ని కల్పించినందున ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు.

పల్లా పర్వత్‌రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

దేవరకొండ : కమ్యూనిస్టు ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్యే పల్లా పర్వత్‌రెడ్డి 27వ వర్ధంతిని సోమవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజాసమస్యలపై కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ తాలూకాలో పర్వత్‌రెడ్డి ఎన్నో పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ మైనొద్దీన్, దేప సుదర్శన్‌రెడ్డి, నూనె రామస్వామి, వలమల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా పోటీచేయడానికి అవకాశం కల్పించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు జొన్నలగడ్డ రంగారెడ్డి సోమవారం అధిష్ఠానాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 1977లో జనతాపార్టీలో చేరి నియోజకవర్గ బాధ్యుడిగా పనిచేశానని, అదేవిధంగా టీడీపీ మండల అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా పనిచేశానని, 2006లో టీఆర్‌ఎస్‌లో చేరి జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశానన్నారు. 20ఏళ్ల బీఆర్‌ఎస్ పార్టీలో ఉంటూ నిజాయితీగా పనిచేసిన తనకు నల్లగొండ ఎంపీ స్థానానికి అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు.

బత్తాయి తోట దగ్ధం



దగ్ధమైన బత్తాయి తోట

పెద్దఅడిశర్లపల్లి : షార్ట్ సర్క్యూట్‌తో బత్తాయి తోట దగ్ధమైంది. ఈ సంఘటన పెద్దఅడిశర్లపల్లి మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని సింగరాజుపల్లికి చెందిన పడాల సైదులు,పడాల చిన్నయ్య, నడింబాయిగూడేనికి చెందిన వడ్లపల్లి నర్సిరెడ్డిలకు చెందిన బత్తాయి తోటల్లో ఆదివారం షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 300 చెట్లు,డ్రిప్ పైపులు, దగ్ధమయ్యాయి. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

రామగిరి (నల్లగొండ): నల్లగొండ పట్టణంలో క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ నాయకులు మాట్లాడుతూ దేశంలో పలుచోట్ల క్రైస్తవులపై దాడులను ఖండిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. దాడులకు పాల్పడినవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో భద్రాద్రి, అశోక్ సుందర్, లక్ష్మయ్య, ప్రేమ్, ప్రేమ్‌కుమార్, రొయ్య కిరణ్, టి.ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ పల్స్ పోలియో



పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ ఉపేందర్

అడవిదేవులపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం వైద్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో లోపు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేశారు. మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామంలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం కవిత, ఆశా కార్యకర్తలు సంధ్యారాణి, కళావతి, కోటమ్మ తదితరులున్నారు.

హైవేపై ‘బెల్టు’ దందా!

- రహదారిపై యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ
- 24గంటల పాటు మద్యం విక్రయాలు
- పట్టించుకోని పోలీసు, ఎక్సైజ్ శాఖలు



చింతపల్లి : మండలంలోని హైదరాబాద్ -నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై అర్ధరాత్రి సైతం యథేచ్ఛగా బెల్టు షాపు నిర్వహిస్తున్నారు. హైదారబాద్‌నుంచి గుంటూరు, పిడుగురాళ్ల, నెల్లూరు తదితర ప్రాంతాలకు బస్సు రాత్రి సమయాల్లో కూడా రాకపోకలు సాగిస్తుండడంతో ఈ రహదారిపై దాబాలు, సిట్టింగ్‌లు యథేచ్ఛగా సాగుతున్నాయి. మాల్ వెంకటేశ్వరనగర్ నుంచి మల్లేపల్లి వరకు మధ్యలో పదుల సంఖ్యలో దుకాణాలు 24గంటల పాటు తెరిచి ఉంటున్నాయి. ప్రైవేట్ వాహన చోదకులే లక్ష్యంగా చేసుకొని నడుస్తున్న ఈ వ్యాపారం.. మూడు బీర్లు.. ఆరు క్వాటర్లు అన్నట్లుగా సాగుతోంది. అర్ధరాత్రి తినడానికి తిండి దొరక్కపోయినా సేవించడానికి మద్యం మాత్రం సులువుగా లభ్యమవుతోంది. మాల్ వెంకటేశ్వరనగర్ హైదారబాద్‌కు 50 కిలోమీటర్లు ఉండడంతో ఈ రహదారిపై వెలిసి అక్రమ సిట్టింగులు, దాబాలకు వచ్చి మద్యం సేవిస్తున్నట్లు తెలుస్తుంది.

24 గంటల పాటు మద్యం విక్రయాలు

మండలంలోని పోలేపల్లి, మాల్ వెంకటేశ్వరనగర్, కుర్మేడు, వింజమూరు, చింతపల్లి, నసర్లపల్లి, వెంకటంపేట హైదరాబాద్-నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై ఉండడంతో ఇక్కడి రహదారుల వెంట 24గంటల పాటు మద్యం విక్రయాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. నూడిల్స్ దుకాణాల్లో సైతం మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది.

తరచూ రోడ్డు ప్రమాదాలు

రాష్ట్ర రహదారి వెంట అక్రమ సిట్టింగ్‌లు వెలుస్తుండడంతో మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంతో రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రి సమయాల్లో తనిఖీలు లేకపోవడం, మద్యం సేవించి అతివేగంగా ప్రయాణించడం కూడా ప్రమాదాలకు కారణమని పలువురు భావిస్తున్నారు. రాష్ట్ర రహదారిపై పలు మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతుండగా బెల్టు దాబాలల్లో మద్యం విక్రయాలు జరుగుతుండడంతో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

నామమాత్రంగా పెట్రోలింగ్

అక్రమ సిట్టింగ్, దాబాలపై కొరడా ఝులిపించాల్సిన పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఎక్సైజ్ శాఖ ఊసేలేకపోగా పోలీస్ శాఖ నామమాత్రపు పెట్రోలింగ్‌తో సరిపెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో సరిపడా సిబ్బంది లేకపోవడంతో పెట్రోలింగ్ తూతూమంత్రంగా సాగుతుందని పలువురు పేర్కొంటున్నారు. నామమాత్ర గస్తీతో సిట్టింగ్‌లు, దాబాలు జంకు.. బొంకు లేకుండా సాగుతున్నాయి.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు



హైదరాబాద్–నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై బెల్ట్‌షాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు. అక్రమ సిట్టింగ్‌లు, ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు ఉంటాయి. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

– యాదయ్య, ఎస్‌ఐ, చింతపల్లి

దైవచింతనతో మానసిక ప్రశాంతత



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం గుడిపల్లి మండలంలోని కోదండాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడిన ఆలయ కమిటీ సభ్యులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయల చైర్మన్ గజ్జెల వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏవిరెడ్డి, కుక్కల గోవర్ధన్‌రెడ్డి, ఎల్లయ్య, సతీష్‌రెడ్డి, ఆలంపల్లి నర్సింహా, జాల నర్సింహారెడ్డి, వేణుధర్ రెడ్డి, దూదిపాల రేఖ, ముక్కమల్ల వెంకటయ్య, జగన్‌మోహన్‌రెడ్డి, నర్సింహ, మధుసూధన్‌రెడ్డి, ధర్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

హాలియా : అనుముల మండలంలోని మధారిగూడెంలో నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం సువర్ణ కొంత కాలంగా అనారోగ్యంతో బాధతపడుతుంది. బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న ఆ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి సోమవారం మధారిగూడెంలో బాధితురాలు గడ్డం సువర్ణను పరామర్శించి బాధితురాలికి తన వంతుగా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా హాలియా మున్సిపాలిటీలో ఇటీవల మృతి చెందిన లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పాండురంగారెడ్డి పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, తిరుమలనాథ ఆలయ చైర్మన్ బుర్రి రాం రెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, నడ్డి లింగయ్య, రిక్కల రామకృష్ణా రెడ్డి, షేక్ ముస్తాఫా, గౌరు శ్రీనాధ్, గడ్డం సజ్జన్, కుసిరెడ్డి సంతోష్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, ఇస్రం లింగస్వామి, మల్లిఖార్జున చారి, పాతనబోయిన కోటేష్, శ్రీధర్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పేరూర్ శివాలయం అభివృద్ధికి కృషిచేయాలి



నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మాజీ మంత్రి జానారెడ్డి

హాలియా : పేరూర్ శివాలయం అభివృద్ధికి నూతన పాలక మండలి సభ్యులు కృషి చేయాలని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అనుముల మండలంలోని పేరూర్ గ్రామ శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివాలయం నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాచీన చరిత్ర కలిగిన పేరూర్ స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. నూతనంగా ఏర్పడ్డ పాలక మండలి సభ్యులు దేవాలయ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. అనంతరం దేవాదాయ శాఖ ఈఓ వెంకటనారాయణ నూతన చైర్మన్ రిక్కల కొండారెడ్డి, ధర్మకర్తలుగా శ్రీనయ్య, యడవెల్లి సునిత, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, అంగోతు పాండునాయక్, నర్సింహ్మాతో పాటు అర్చకులుగా గంగపురం రాకేష్ శర్మతో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలి సభ్యులను పలువురు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ కర్నాటి లింగారెడ్డి, అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్, సీనియర్ నాయకులు లింగారెడ్డి, మిట్టపల్లి వాసులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, నాయకులు చినబిక్షం యాదవ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, పెద్దిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, రమణారెడ్డి, సాంబశివారెడ్డి, రాంబాబు, రామకృష్ణారెడ్డి, శ్రీహరి, మస్తాన్‌రావు, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామోహన్‌రావు పాల్గొన్నారు.

ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుంది

- సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



త్రిపురారం : కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న జైవీర్‌రెడ్డి



గుర్రంపోడు : కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

త్రిపురారం : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, సాగర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో నూతన సబ్ బ్లాక్ అలాగే డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ పరిశ్రమ ఆధ్వర్యంలోని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సహకారంతో రూ. 2.20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలిసి ప్రారంభించారు. అలాగే త్రిపురారం, నర్లకంటిగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికా ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నూతన భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందజేసిన రెడ్డీస్ ల్యాబ్ యాజమాన్యాన్ని అభినందించారు. అనతరం కస్తూరిబా గాంధీ పాఠశాలలో వంటల నిర్వహకులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, ఎంఈఓ బాలాజీ నాయక్, ఎంపీడీఓ సత్యప్రభ, తహసీల్దార్ ప్రమీలా, ఏఈ రవీందర్ రెడ్డి, రెడ్డీస్ ల్యాబ్ ప్రతినిధులు గ్రూప్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, సీటీఓ హెడ్ కృష్ణారావు, పీవీ శ్రీనివాస్, లైజన్ ఆఫీసర్ శరత్ చంద్రా రెడ్డి, వీరస్వామి, ముడిమళ్ల బుచ్చిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ నాయక్, రవి కుమార్, నరేష్, రవి, పీబీ శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాలల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మండలంలోని పెద్ద దేవుల పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్లకంటి గూడెంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ సహకారంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్లకంటి గూడెం గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి వద్దకు వచ్చి వీదిలో మురుగు కాలువ సమస్యను పరిష్కరించాలని బీష్మించి కూర్చున్నారు. ఇళ్లల్లోంచి వచ్చే మురుగు నీరు, వర్షపు నీరు కిందకు వెళ్లకుండా కొందరు వ్యక్తులు అడ్డంగా కట్ట కట్టడంతో కొంత కాలంగా నానా అవస్థలు పడుతున్నామని, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చెపిప్పనా పట్టించుకోవడంలేదని మహిళలు ముకుమ్మడిగా ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మహిళలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

గుర్రంపోడు : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలన్నింటినీ నెరవేస్తుందని సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో 40మంది కల్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో నాలుగింటిని అమలు చేసిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సర్వయ్య, ఎంపీటీసీ రాములు, సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా, జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

యువత సమాజానికి ఆదర్శంగా మెలగాలి



యువజన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ

కొండమల్లేపల్లి : యువత సమాజానికి ఆదర్శంగా మెలగాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖరెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల యువజన కమిటీ సభ్యులకు ఆమె నియామకపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిలో యువజన కమిటీ సభ్యులు పాలుపంచుకోవాలన్నారు. యువతజ సమాజంలో క్రమశిక్షణతో మెలుగుతూ బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలన్నారు. యువజన కమిటీలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిల్లి కృష్ణయాదవ్, ఏకుల అనిత, కార్యదర్శులు రామకృష్ణ, రమేశ్ బాబు, నేనావత్ శ్రీను, నిరంజన్‌గౌడ్, శరత్, రాజ్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, సురేష్, సురేష్, మంగ్య నాయక్, వెంకటయ్య, మహేందర్, సేవా, ఖదీర్, అంజి పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



వేడుకలను ప్రారంభిస్తున్న గుత్తా

గుర్రంపోడు : విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండలకేంద్రంలో గౌతమ్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ కష్టాలు పిల్లలు పడకూడదనే తల్లిదండ్రులు బాగా చదివించాలని కోరుకుంటున్నారన్నారు. అనంతరం విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, పాఠశాల కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

నల్లగొండ టౌన్: జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ శక్తి న్యూవాయిస్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్‌లో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఝాన్సీరాణి, సెక్రెటరీ విమల, ట్రెజరర్ సరిత, పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌మెన్ల సేవలు అభినందనీయం



విద్యుత్ లైన్‌మెన్లను శాలువాతో సత్కరిస్తున్న మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ లైన్‌మెన్ల సేవలు అభినందనీయమని, రాత్రి అనక పగలు అనక విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయంకుండా తమ ప్రాణాలను అడ్డుపెట్టి విధులు నిర్వహిస్తున్నారని రైస్ మిల్లర్స్ అసోషియేషన్ రాష్ట ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ అన్నారు. సోమవారం జాతీయ లైన్‌మెన్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రైస్ మిల్లర్స్ భవనంలో లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో సత్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణ, గంట సంతోష్‌రెడ్డి, లైన్‌మెన్ లు మారం శ్రీనివాస్, సోమాచారి, రామచందర్, శ్రీరాములు, మోతీలాల్, జనార్ధన్, సీతారాములు, నరేందర్‌రెడ్డి, శ్రీధర్, చాంద్‌పాషా, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, కృష్ణ, గాలిబ్, వెంకటరత్నం, ముత్యాలు తదితరులున్నారు.

వాడపల్లి దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక



ఆలయ నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వాడపల్లి శ్రీలక్ష్మీనరసిహస్వామి దేవస్థానం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్‌గా పాదిల్ల శ్రీనివాసులు, సభ్యులుగా దేవుళ్ల నాగయ్య, బాణావత్ అరుణ, అలుగుల దుర్గారావు, చిట్టిపోలు వెంకటనర్సయ్య, కాతోజు శ్రీధర్, మాగంటి గురుమూర్తి, నూగురి రామానుజాచార్యులు ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ కొండూటి సిద్ధయ్య, లక్కమల్ల సత్యనారాయణ, సుబ్బయ్య, చెన్నయ్య, నాగు నాయక్, వీరయ్య పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రభావతి

నల్లగొండ: పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరుతూ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి సోమవారం కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. నేటికీ పావలా వడ్డీ రుణాలు అందడం లేదని, బ్యాంక్‌లు అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని కలెక్టర్‌కు విన్నవించారు. స్త్రీ నిధి డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శులు చనగాని నాగమణి, భూతం అరుణకుమారి పాదూరి గోవర్ధన, కారంపొడి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: ఐసీడీఎస్, సీడీపీఓ, డీడబ్ల్యూఓ కార్యాలయాల్లో నడుస్తున్న అద్దె కార్ల (హైర్ వెహికిల్స్) బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ అద్దె కార్ల యజమానులు సోమవారం కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. 10–12 నెలల అద్దె చెల్లించకపోవడంతో తమకు కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని వివరించారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా నెలవారీ అద్దె రూ.33 వేల నుంచి రూ.55 వేలకు పెంచాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో శోభన్, రామకృష్ణ, సత్తయ్య, శంకర్, నాజిద్, సంతోష్, వెంకటయ్య ఉన్నారు.

సావిత్రీబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ టౌన్ : మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, సావిత్రీబాయిపూలే విగ్రహాన్ని మిర్యాలగూడలో ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు రాజకీయ పార్టీలను కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి ఉపాధ్యాయురాలైన సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లతో పాటు అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ముందుకు రావాలని కోరారు. కులమాతాలకు అతీతంగా పురుషుల మాదిరగానే మహిళలకు కూడా విద్యను అభ్యసించాలని పాఠశాలలను ఏర్పాటు చేసిన మహానీయురాలని పేర్కొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిడుగురాళ్లకు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న ఘటన దామరచర్ల మండలం వాడపల్లి చెక్‌పోస్టు వద్ద సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్‌ఐ రవి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు డీసీఎం వాహనంలో 90క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని నల్లగొండ నుంచి దామరచర్ల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పిడుగురాళ్లకు అక్రమంగా తరలిస్తుండగా వాడపల్లి పోలీసులు రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు పట్టుబడిన పీడీఎస్ బియ్యాన్ని స్టేషన్‌కు తరలించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఎవరైనా పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



పోతునూరు యూపీఎస్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దవూర : మండలంలోని పోతునూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఒక్కరోజు బాధ్యతలను చక్కగా నిర్వర్తించి ఔరా అనిపించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బాణావత్ సక్రు నాయక్, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, గోవర్ధన్, అనిల్‌శేఖర్, అనూష, శేఖర్, వాణి, లావణ్య, సీఆర్‌పీ వెంకటయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నాగార్జునసాగర్: మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హిల్‌కాలనీకి చెందిన ఒకటో వార్డు కౌన్సిలర్ మంగ్తానాయక్, మూడో వార్డు కౌన్సిలర్ నాగశిరీషా మోహన్‌నాయక్ మరికొంతమంది కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, జిల్లా కాంగ్రెపార్టీ అధ్యక్షులు శంకర్‌నాయక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నందికొండ కౌన్సిలర్లు